ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
జిల్లా వార్తలు

సోమవారం 6 జనవరి 2025

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భగత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మెతక వైఖరి చూపుతున్నదన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, టేకుమల్ల సమ్మయ్య పాల్గొన్నారు.



ఇలపై ఇంద్రధనస్సు

ముగ్గు వేస్తున్న యువతి



‘ఆంధ్రజ్యోతి-ఏబీఎన్’ ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన

- ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసిన మహిళలు, యువతులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వాణీనికేతన్ పాఠశాల ఆవరణలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వ హణలో రాష్ట్ర స్థాయి ప్రధాన స్పాన్సర్ గా సంతూర్, కో స్పాన్సర్స్‌గా గార్డెనింగ్ పార్టనర్‌గా క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సంస్థలు, స్థానిక జిల్లా స్పాన్సర్‌గా టవర్ సర్కిల్ లోని వర్ష జువెల్లర్స్ వ్యవహరించాయి. ఉదయం 10.30కు పోటీలు ప్రారంభిం చారు. జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 50 మంది మహిళలు ముగ్గులు వేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జిల్లా సంక్షేమ శాఖాధికారి కె సబిత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి భాగ్యలక్ష్మి, గంగాధర సీడీపీవో ఎం కస్తూరి హాజరై విజేతలను ఎంపిక చేశారు. జిల్లా స్పాన్సరర్ టవర్ సర్కిల్‌లోని వర్ష జువెల్లర్స్ అధినేత యెలగందుల వీరేశం హాజరై అతిథులందరితో కలసి ముగ్గరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ బహుమతులను అందించారు. కిసాన్‌నగర్‌కు చెందిన కొక్కొండ లహరి ప్రథమ బహుమతి గెలుచుకోగా ఆమెకు ఆరు వేల రూపాయల బహుమతిని అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యానగర్‌కు చెందిన దుర్గం రేణుకకు నాలుగు వేల రూపాయలు, తృతీయస్థానంలో నిలిచిన కోతిరాంపూర్‌కు చెందిన సత్రం సరితకు మూడు వేల రూపాయలు అందుకున్నారు. మిగిలిన 47 మందికి పార్టిసిపేషన్ బహుమతులను అందజేశారు. లోగో ముగ్గులు వేసిన ఎం స్రవంతి, హర్షియా, ఇ సాత్విక్‌లక్ష్మీకి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ బ్రాంచి మేనేజర్ కల్లెపు సంపత్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో 22 సంవత్సరాలుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్పాన్సర్స్‌కు, న్యాయ నిర్ణేతలకు, నిర్వహణకు సహకరించిన వాణీనికేతన్ యాజమాన్యానికి, సిబ్బందికి, వ్యయ ప్రయాసలకోర్చి ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ముగ్గుల రూపంలో ప్రదర్శించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. న్యాయ నిర్ణేతలు కె సబిత, భాగ్యలక్ష్మి, ఎం కస్తూరి మాట్లాడుతూ రంగుల ముగ్గుల శోభతో పండుగ కళ కనిపిస్తోందని అన్నారు. సంస్కృతీ సాంప్రదాయాలు, పలు అంశాలు, పండుగ విశిష్టతను తెలిపే ప్రస్ఫుటంగా ప్రతిబింబించే విధంగా ముగ్గులు వేశారని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. బ్యూరో చీఫ్ నగునూరి శేఖర్ మాట్లాడుతూ మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిష్పక్షపాతంగా, నిర్భయంగా సమాజానికి నిజమైన వార్తలందించడంతో పాటు సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ ముగ్గుల పోటీలను నిర్వహిస్తోందన్నారు. పోటీల్లో పాల్గొనడమే ప్రధాన ధ్యేయమని, నిజానికి ఇందులో అందరూ విజేతలేనని భావించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి పరుచూరి జయంత్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ నూగూరి శ్రావణ్ కుమార్ (ఏడీవీటీ), ఏసిఎం వర్ధినేని పాపారావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సందెవేని శ్రీనివాస్, డెస్క్ ఇన్‌చార్జి గర్రెపల్లి సురేందర్‌గౌడ్, సబ్ ఎడిటర్ జి జీవన్‌రెడ్డి, ఏవోలు ఎ మునీశ్వర్, ఎం కుమార్, అకౌంటెంట్ పి సంతోష్, స్టోర్ అసిస్టెంట్ బి వెంకటమల్లు, ఏసీవోలు ఇ రమేశ్, ఆర్ శ్రీనివాస్, స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఎండీ షకూర్, రిపోర్టర్లు అయిలేని సురేందర్‌రెడ్డి, బిట్ల లక్ష్మణ్, పరాంకుశం మనోహర్, డి రాజారాంమోహన్, దామరపెల్లి రాజేందర్, వంగపల్లి సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ కల్లెపు సంపత్ రెడ్డి, వేదికపై స్పాన్సరర్ ఎలగందుల వీరేశం, న్యాయ నిర్ణేతలు



ప్రథమ బహుమతి విజేత కొక్కొండ లహరికి నగదు బహుమతి అందజేస్తున్న న్యాయనిర్ణేతలు, స్పాన్సరర్ ఎలగందుల వీరేశం



ద్వితీయ బహుమతి విజేత దుర్గం రేణుకకు నగదు బహుమతి అందజేస్తున్న న్యాయనిర్ణేతలు, స్థానిక స్పాన్సరర్



తృతీయ బహుమతి విజేత సత్రం సరితకు నగదు బహుమతి అందజేస్తున్న న్యాయనిర్ణేతలు, స్థానిక స్పాన్సరర్

సంతోషంగా ఉంది....



- కొక్కొండ లహరి, కిసాన్‌నగర్, ప్రథమ బహుమతి

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీల్లో విజేతగా నిలవడం చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రజ్యోతి ఎప్పటికీ ఇలాగే ముగ్గుల పోటీ నిర్వహించాలని కోరుకుంటున్నా.

నాకంటూ ఓ గుర్తింపు వచ్చింది



- దుర్గం రేణుక, విద్యానగర్, ద్వితీయ బహుమతి

అందరికీ ముందస్తు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు. 18 సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నా. బహుమతులు గెలుస్తుండంతో నా కంటూ ఓ గుర్తింపు వచ్చింది. ఎక్కడికెళ్లినా మీరు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో ముగ్గు వేశారు కదా అంటారు. చాలా సంతోషంగా ఉంది.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు



- తృతీయ బహుమతి విజేత, సత్రం సరిత, కోతిరాంపూర్

సంక్రాంతి పండగంటే నాకు ఇష్టం. ఎక్కడెక్కడో ఉన్న కుటుంబ సభ్యులంతా ఒక్క చోట చేరి పండుగ జరుపుకుంటారు. ముగ్గులు, వేడుకలతో, రైతుల ధాన్యాలతో పండుగ సంతోషంగా జరుపుకుంటారు. పోటీలు నిర్వహించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు.

ముగ్గుల పోటీల చిత్రాలు 7లో..

సాగు భూములకు రైతు భరోసా

- సీజన్‌కు రూ. 6 వేల చొప్పున ఏడాదికి రూ. 12 వేలు
- దరఖాస్తులు అవసరం లేదు
- ఈ నెల 26 నుంచి ప్రారంభం
- రైతులకు లబ్ధి రూ. 195 కోట్లు
- వ్యవసాయ కూలీలకు వంద కోట్ల సాయం



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

సాగుకు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ సభలు, దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేకుండానే రైతుల ఖాతాల్లో వారికున్న భూమికి అనుగుణంగా ఎకరాకు సీజన్‌కు ఆరు వేల రూపాయల చొప్పున జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం రైతుబంధు సాయం పేరిట ఎకరాకు సీజన్‌కు ఐదు వేల రూపాయల చొప్పున ఏటా పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తూ వచ్చింది. ప్రస్తుతం జిల్లాలోని రైతులు రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయంగా ఎకరాపై అదనంగా రెండు వేల రూపాయలు లబ్ధి పొందనున్నారు. ఏటా ఎకరాకు 12 వేల రూపాయలు చొప్పున వారికి ప్రభుత్వ సాయం అందనున్నది.

● రూ. 198 కోట్ల వరకు సాయం వచ్చే అవకాశం

ప్రస్తుతం ప్రభుత్వం సాగుకు యోగ్యంకాని భూములను మినహాయించాలని భావించిన నేపథ్యంలో ఈ విస్తీర్ణంలో 30 వేల నుంచి 35 వేల ఎకరాలు తగ్గిపోతాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. జిల్లాలో 3.25 లక్షల ఎకరాలకు రైతు భరోసా సహాయంగా ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు అందిస్తే జిల్లాకు 195 నుంచి 198 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఈ యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందనున్నదని ప్రభుత్వ నిర్ణయంతో రైతులు సంతోషిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతిస్తున్నారు. ఎన్నికల సమయంలో, ప్రజాపాలనలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చినా అది ఆరు వేల రూపాయలకు తగ్గిపోవడం రైతుల్లో కొంత అసంతృప్తి కలిగిస్తున్నా ఈ సీజన్ నుంచి పెట్టుబడి సాయం అందించాలని గతం కంటే సీజన్‌కు ఎకరాకు వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడంతో వారు సరిపెట్టుకుంటున్నారు.

● గతంలో 3.55 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం

జిల్లాలో 3.55 లక్షల ఎకరాల నుంచి 3.65 లక్షల ఎకరాల వరకు సాగు భూమి ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతి సీజన్‌లో 3.55 లక్షల ఎకరాలకు తగ్గకుండా పెట్టుబడి సాయం అందింది. ఈ లెక్కన ఎకరాకు అదనంగా రెండు వేల రూపాయల చొప్పున జిల్లా రైతులకు 71 కోట్ల రూపాయల అదనపు సాయం అందనున్నది. జిల్లాలో 2023 వానాకాలం సీజన్‌లో 2,00,075 మంది రైతులు 182.3 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం పొందేందుకు అర్హులని నిర్ణయించారు. ఆ సీజన్‌లో 1,88,515 మంది రైతులకు 177 కోట్ల 99 లక్షల రూపాయలు సాయంగా అందించారు. 2023 యాసంగిలో 2,03,096 మంది రైతులకు 182.01 కోట్లు ఇవ్వాలని భావించారు. అయితే 1,90,826 మంది రైతులకు 177.61 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం అందింది. గడిచిన సీజన్లలో రైతులకు అందిన సహాయాన్ని పరిగణలోకి తీసుకుంటే జిల్లాలో 3 లక్షల 55 వేల ఎకరాల భూమికి ప్రభుత్వం సహాయం అందిస్తూ వచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం సాగుకు యోగ్యమైన భూమికి మాత్రమే పెట్టుబడి సహాయాన్ని అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులకు సేకరించిన భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, పరిశ్రమలు, నివాస గృహాలుగా, రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిన భూములు, ఫాంహౌజ్‌లుగా మారిన భూములు, గుట్టలు, కొండలు, రాళ్ల రప్పలతో సాగుకు యోగ్యంగా లేని భూములు, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములు, రోడ్లకింద పోయిన భూములకు పెట్టుబడి సాయం అందుతున్నట్లు, ఈ నిధులు దుర్వినియోగమవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రెవెన్యూ యంత్రాంగం ద్వారా ఇలాంటి భూములను గుర్తించి వీటికి పెట్టుబడి సాయాన్ని అందించవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. 2023 యాసంగిలో 3,55,220 ఎకరాలకు, 2023-24 వానాకాలంలో 3,55,980 ఎకరాలకు పెట్టుబడి సాయాన్ని అందించారు.

● భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ. 12 వేల సాయం...

భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏటా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల వ్యవసాయ కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 1,23,625 జాబ్ కార్డులు జారీ చేశారు. వీటిలో 2,31,802 మంది కూలీలు ఉపాధి కోసం నమోదు చేసుకున్నారు. జిల్లాలో 82,460 జాబ్ కార్డులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయి. వీటిలో నమోదైన కూలీలు 1,26,338 మంది ఉన్నారు. ఏ మాత్రం భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలను మాత్రమే పరిగణలోకి తీసుకొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం అందించినా జిల్లాలో లక్ష మందికిపైగా లబ్ధి పొందనున్నారు. యాక్టివ్‌గా ఉన్న జాబ్ కార్డుల్లో రెండు, మూడు వేల కుటుంబాలను మినహాయించినా మిగతా కుటుంబాల వారికి ఏమాత్రం భూమి ఉండే అవకాశం లేదు. వారందరికీ ఈ పథకం కింద ఏటా 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందే అవకాశం ఉందని భావిస్తున్నారు. 80 వేల కుటుంబాలకుపైగా ఈ పథకం కింద లబ్ధి పొందితే జిల్లాలోని వ్యవసాయ కూలీలకు 96 కోట్ల నుంచి 100 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందే అవకాశం ఉన్నది. కొత్త సంవత్సరంలో ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు నిర్ణయాల కారణంగా రైతులు, వ్యవసాయ కూలీల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

భగత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికులకు బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్మికుల వేతనాలు మూడు నెలలుగా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో ఎండిగ రవీందర్‌రావు, కాశిపాక శంకర్, వడ్లూరి లక్ష్మీనారాయణ, ఎలకపల్లి సారయ్య, బోయిని స్వరూప, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను

★ మంచిర్యాల లోని మహేష్ గ్రాఫిక్స్‌లో పనిచేయుటకు అనుభవం గల "Photshop / Coroldraw" డిజైనర్స్ మరియు ఫ్లెక్స్ ప్రింటర్ ఆపరేటర్స్ వెంటనే కావలెను. సంప్ర : 99481 59999

AJK-218370

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, ఇట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640

జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 9985411262

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 9985411063

పెద్దపల్లి :- 9550900238

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

- మరొకరి తీవ్ర గాయాలు



సంపత్ (ఫైల్)

జమ్మికుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఉదయం మోపెడ్‌ను ఓ కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్‌కు చెందిన గుడికందుల సంపత్ (55) తన మోపెడ్‌పై పెద్దంపల్లి గ్రామానికి చెందిన స్నేహితుడు రాజయ్యను తీసుకుని పనికి వెళ్తున్నాడు. ఇదే సమ యంలో జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు తనకారులో హుజూరాబాద్ నుంచి జమ్మికుంటకు వస్తోంది. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ సమీపంలోకి రాగానే అవతలి వైపు నుంచి వస్తున్న సంపత్ తన వాహనాన్ని ఒక్కసారిగా యూటర్న్ చేశాడు. ప్రమాదవశాత్తు కారు మోపెడ్‌ను ఢీకొట్టింది. కిందపడిన రాజయ్య కాలు విరిగింది. సంపత్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎమ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంపత్ మృతి చెందాడు. రాజయ్య చికిత్స పొందుతున్నాడు. సంపత్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



మాశెట్టి అశోక్(ఫైల్)

తిమ్మాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామ సమీపంలో పదిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాశెట్టి అశోక్(65) అనే వ్యక్తి ఆదివారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. మండలంలోని మహాత్మానగర్ గ్రామానికి చెందిన పోలవేణి గట్టుబాబు, అతడి భార్య మంగ(50), సోదరి మాశెట్టి అహల్య, బావ అశోక్‌తో కలిసి డిసెంబరు 26న వేములవాడలో ఓ శుభాకార్యానికి హాజరయ్యారు. తిరిగి కారులో ఇంటికి వస్తున్న క్రమంలో బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద రోడ్డుపై నిలిపి వున్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంగ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.

గట్టుబాబు, మాశెట్టి అశోక్, అహల్య తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో గట్టుబాబు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గత నెల 28వ తేదీన గట్టుబాబు మృతి చెందాడు. గాయపడిన మాశెట్టి అశోక్, అహల్యా కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మాశెట్టి అశోక్(65) చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. అశోక్ భార్య అహల్య ఆస్పత్రిలోనే చికిత్స పొందుతుంది. పది రోజుల వ్యవధిలో బావ, బావమరుదుల కుటుంబాల్లో ముగ్గురు మృతిచెందడంతో బంధువుల్లో విషాదం నెలకొంది.

పతంగులతో జర పైలం..

- సంక్రాంతి సీజన్‌లో పిల్లలు, యువకుల సందడి
- గాలిపటం ఎగరవేసేందుకు చైనా మాంజా విరివిగా ఉపయోగం
- మాంజా... మనుషులు, పక్షులకు ప్రమాదకరం



కరీంనగర్ క్రైం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ వచ్చిందంటే పతంగులు ఎగురవేసేందుకు పిల్లల, యువకులు ఉత్సాహం చూపుతుంటారు. సంక్రాంతి సెలువుల్లో పిల్లల ప్రతీ ఇంట పతంగులు ఎగురవేస్తూ సంబురాలు చేసకుంటుంటారు. కొన్ని సందర్భాల్లో యువకులు, పిల్లలు పతంగుల ఎగురవేతలో పోటీలు కూడా పెట్టుకుంటారు. సంక్రాంతి సమయంలో ఆకాశం రంగురంగుల గాలిపటాలతో కళకళలాడుతుంటుంది. ఈ పతంగు లతో జర పైలంగా ఉండాల్సిన అవసరం ఉంది. సాధారణ పతంగుల దారంతో ప్రమాదం ఏమీ లేనప్పటికీ చైనా మాంజాలు మనుషులకు, పక్షులకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా చైనా మాంజాను వాడకపోవటం మంచిదని అటవీశాఖ, పోలీసుశాఖల అధికారులు, పక్షి ప్రేమికులు అంటు న్నారు. పతంగి ఎగురవేసేందుకు వినియో గిస్తున్న నిషేధిత చైనా మాంజా గాలిలో ఉన్నప్పుడు, చెట్లకు చిక్కుకున్న సమయంలో దారిన వెళ్లే ద్విచక్రవాహనదారుల మెడకు చుట్టుకోవడం, పక్షుల రెక్కలకు చుట్టుకోవడంతో మెడ, రెక్కలు తెగి తీవ్రరక్తస్రావంతో మరణాలు సంభవిస్తాయి. ఇటీవల భద్రాచలం, జనగాం ప్రాంతాల్లో రెండు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయి. కొంతమంది మరీ పోటీలు పెట్టుకుని గాలిపటాలు గాల్లో ఎక్కువ ఎత్తులో ఎగురవేసేందుకు చైనా మాంజా దారం ఉపయోగిస్తారు. మాంజాకు గాజు పొడి లేదా ప్లాస్టిక్ అద్ది దృఢంగా తయారు చేస్తున్నారు.

మాంజాపై నిషేధం ఉన్నా..

మాంజా కారణంగా పెద్దసంఖ్యలో పక్షులు, మనుషులు తీవ్రగాయాల పాలవటం, కొన్ని సందర్భాల్లో మరణాలు సంభవిస్తుండటం కారణంగా రాష్ట్రంలో చైనా మంజా, గాజు పొడి అద్దిన మాంజాల అమ్మకంపై నిషేధం విధించారు. అయినప్పటికీ మార్కెట్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. చైనా మాంజాపై అవగాహనలేని పిల్లలు దానిని కొనుగోలు చేస్తూ పతంగులు ఎగురవేసేందుకు ఉపయోగిసున్నారు. గతంలో చైనా మాంజాను ఇతర రాష్ట్రాల నుంచి రహస్యంగా తీసుకువచ్చి స్థానికంగా విక్రయించేవారని, ప్రస్తుతం స్థానికంగానే తయారు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చైనా మాంజాను నైలాన్, సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ పొడి పూసి తయారు చేస్తుంటారు. ఇది సాధారణ దారం కంటే దృఢంగా, పదునుగా ఉంటుంది. పతంగులు ఎగురవేసిన తర్వాత మాంజాను అలానే వదిలేస్తుండడంతోపాటు కొన్ని సందర్భాల్లో తెగిన గాలిపటం మాంజా ఎక్కడో దూరంగా పడిపోతుంది. మాంజాను తిరిగి సేకరించకుండా అలానే వదిలేస్తుంటారు. పతంగి తెగిన తర్వాత మాంజాతో గాలిలో తేలుతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో చెట్లు, ఎత్తైన భవనాలకు, టవర్లకు చిక్కుకుంటుంది. ద్విచక్ర వాహనంపై వెళ్లే వారికి గొంతుకు చుట్టుకుంటోంది. చెట్లపై చిక్కిన మాంజా పక్షులకు చుట్టుకుని తీవ్రగాయాలై మరణిస్తున్నాయి. దీంతో మాంజాను ఉపయోగించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పక్షుల ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. మాంజాలు ఉపయోగించ వద్దని పోలీసులు, అటవీశాఖ అధికారులు వ్యాపారుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

మాంజాను విక్రయిస్తే చర్యలు...

- షౌకత్ హుస్సేన్, కరీంనగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

గాలిపటాల ఎగరవేతకు గాజు, ప్లాస్టిక్ పూతతో కూడిన మాంజాను విక్రయిస్తే వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో చైనా మంజా నిషేధం. విక్రయాలు చేపడితే ఫారెస్ట్ యాక్టు ప్రకారం ఏడు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుంది. గాజు పొడి, ప్లాస్టిక్‌తో తయారు చేసిన మాంజాతో మనుషులతోపాటు పక్షులకు కూడా ప్రమాదకరం. కరీంగనర్‌లో మాంజా విక్రయాలు జరపకుండా తనిఖీలు నిర్వహిస్తూ వ్యాపారులను హెచ్చరిస్తున్నాం. చైనా మాంజాను ప్రజలు ఉపయోగిస్తూ సంక్రాంతి పండుగ వేళ ఇబ్బందులపాలు కావద్దు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిస్తే వెంటనే సమాచారం అందించాలి.

కిలో గంజాయి పట్టివేత

- నలుగురి అరెస్టు

పెగడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలోని నార్సింహునిపేట శివారులో ఆదివారం నలుగురు వ్యక్తుల నుంచి కిలో గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికిరణ్ తెలిపారు. నార్సింహునిపేట గ్రామశివారులో నలుగురు వ్యక్తుల వద్ద నిషేధిత గంజాయి ఉన్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు పెగడపల్లి ఎస్‌ఐ రవికిరణ్ స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారివద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవి కిరణ్ తెలిపారు.

మల్యాలలో గుడిసెలు దహనం

ఇల్లందకుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన గీత కార్మికులు తాటి వనంలో వేసుకున్న గుడెసెలను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారు. శనివారం సాయంత్రం కార్మికులు తాటివనం నుంచి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం వచ్చేసరికి గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేశారని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు కార్మికులు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

కొడిమ్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ అనే వ్యక్తి తన విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ రాకేష్ ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి కొడిమ్యాల బస్టాండ్ సమీపంలో పది గంటల ప్రాంతంలో ఎస్సై, పోలీసులు వాహన తనిఖీలో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాజేందర్ తన వాహ నాన్ని వేగంగా నడుపుతూ కిందపడిపోయాడు. అతడిని పరీక్షించగా పోలీసుల మీదికి దురుసుగా ప్రవర్తించినట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూమి కోసం పొలంలో కూర్చుని రైతు నిరసన



పొలంలో కూర్చుని నిరసన తెలుపుతున్న రైతు గట్టయ్య

హుజూరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట గ్రామంలో తనకు చెందాల్సిన రెండున్నర గుంటల భూమి వెంటనే ఇవ్వాలని ఆదివారం బరిగే గట్టయ్య అనే రైతు పొలంలో కూర్చొని నిరసన తెలిపాడు. గట్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మక్కపేటకు చెందిన గట్టయ్య తండ్రి 20ఏళ్ల క్రితం ఓ వ్యక్తి నుంచి 20 గుంటల భూమి కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి భూమి సాగు చేసుకుంటున్నారు. కాగా భూమి తక్కువగా ఉందనే అనుమానంతో గట్టయ్య హుజూరాబాద్ తహసీల్దార్‌కు భూమి కొలత కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు సర్వేయర్‌తో కొలతలు చేపట్టారు. రెండున్నర గుంటల భూమి పక్కనే ఉన్న రైతు సమ్మిరెడ్డి పొలంలో ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఆ సమయంలో పంట వేసి ఉంది. పంట కోత పూర్తయ్యాక ఆ భూమిని వదిలేస్తానని చెప్పిన సమ్మిరెడ్డి ఏడాది దాటినా పట్టించుకోక పోవడంతో గట్టయ్య ఆదివారం నిరసన చేపట్టాడు. రెండున్నర గుంటల భూమి ఇచ్చేంతవరకు నిరసన కొనసాగిస్తానని గట్టయ్య తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

కొండగట్టుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల పాదయాత్ర

- అంజన్న ఆలయంలో డిమాండ్ల అమలుకు పూజలు



కొండగట్టుకు పాదయాత్రగా వస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మల్యాల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరవై అయిదు రోజులుగా డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ధర్నాలో భాగంగా ఉమ్మడి కరీనంనగర్ జిల్లాకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా నుంచి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు మహాపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ డిమాండ్లు ప్రభుత్వం అంగీకరించేలా చూడాలని స్వామి వారికి పూజలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని స్వామి అంజన్నకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్లా, పెద్దపెల్లి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు మహాపాద యాత్రలో పాల్గొన్నారు

మతాంతర వివాహ చిచ్చు

జమ్మికుంట రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వాడకు చెందిన ఓ ఇంట్లో మతాంతర వివాహం చిచ్చు రేపింది. కూతురు మతాంతర వివాహం చేసుకోగా ఓ తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ కలీం (45) కుమార్తె ఈ నెల 2న మతాంతర వివాహం చేసుకుంది. దీంతో తండ్రి కలీం మనస్తాపానికి గురయ్యాడు. శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందాడు. కలీం భార్య సహేదా సుల్తానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

అంత్యక్రియలకు వెళ్లి వస్తూ మహిళ మృతి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అంత్యక్రియలకు వెళ్లి వస్తూ ఓ మహిళ రోడ్డు ప్రమాదానికి గురికాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం కల్వల గ్రామానికి చెంది న గాజుల ఓదమ్మ(68) అనే మహిళ శనివారం జూపాక గ్రామంలో అంత్యక్రియ లకు హాజరైంది. తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాంపూర్ గ్రామంలోని జూపాక క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుంది. ఈ క్రమంలోనే శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన కాజా కలీంఉల్లా కారు అతివేగంగా వచ్చి ఓదమ్మను ఢీకొట్టింది. ఆమెకు తీవ్రగాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ రాత్రి మృతి చెందింది. ఓదెమ్మ కుమారుడు సర్వేశ్వర్ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో ఆదివారం పోలీస్‌లు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులు రంజిత్, రజనీకాంత్, రాజు, శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

తెలంగాణ సంస్కృతి గొప్పది

- తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి నిత్యానందరావు



మిడ్ మానేరు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి గొప్పదని తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వెల్దండి నిత్యానంద రావు అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం శరత్ సాహితీ కళా స్రవంతి రజతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒక సాహిత్య సంస్థ రజతోత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సంస్థ పక్షాన ఆరు పుస్తకావిష్కరణలు జరిగాయి. మూడు సాహిత్య పురస్కారాలు అందజేశారు. సబ్బని సమీక్షలు-విమర్శలు పుస్తకాన్ని కల్‌బుర్గి కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బట్టు సత్యనారాయణ పుస్తకాన్ని ఆవిష్కరించగా సబ్బని రాసిన అవ్వ ది మదర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సబ్బని ఛార్‌ధామ్ యాత్ర పుస్తకాన్ని జాతీయ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. సబ్బని మౌన సముద్రం పుస్తకాన్ని సమాజ సేవకుడు కొండూరు జగన్మోహనరావు ఆవిష్కరించగా అవ్వ పుస్తక ఫ్రెంచ్ అనువాద పుస్తకాన్ని అరసం జిల్లా అధ్యక్షుడు గులాబీల మల్లారెడ్డి, అవ్వ పుస్తక జపనీస్ భాషానువాద పుస్తకాన్ని డాక్టర్ మచ్చ హరిదాసు ఆవిష్కరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మ రాసిన మిడ్ మానేరు పుస్తకాన్ని ఆచార్య వెల్దండి నిత్యానందరావు ఆవిష్కరించారు.

కాగా బెంగాలీ రచయిత్రి కాబేరి ఛటోపాధ్యాయకు సబ్బని నాగమ్మ-మల్లేశం స్మారక సాహిత్య పురస్కారాన్ని, ఆచార్య వెల్దండి నిత్యానందరావుకు సంకేపల్లి కాంతయ్య-కమలమ్మ స్మారక సాహిత్య పురస్కారాన్ని, సంస్థ పక్షాన డాక్టర్ పి రమేశ్ నారాయణకు అనువాద పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ సబ్బని రాసిన సమీక్షలు-విమర్శలు గ్రంథాన్ని కొండూరు జగన్మోహన్‌రావుకు, నాగేంద్రశర్మ రాసిన మిడ్ మానేరు కవిత్వాన్ని జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర దంపతులకు అంకితమిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, తండ హరీశ్‌గౌడ్, మానస ఆర్ట్ థియేటర్ కార్యదర్శి రఘుశ్రీ, పీఎస్ రవీంద్ర, మాడిశెట్టిగోపాల్, కేఎస్ అనంతచార్య, హిందీ రచయితలు సుష్మా త్రిపాఠి, శేఖర్ త్రిపాఠి, డాక్టర్ బొద్దుల లక్ష్మయ్య, డాక్టర్ ఇ భద్రయ్య, రవి, దేవానదం, వైరాగ్యం ప్రభాకర్, నవనీతరావు, రామేశం, సురేందర్ రెడ్డి, అనిల్, లక్ష్మీపతి, రామరాజు పాల్గొన్నారు.

నడక పోటీలో కాలనీ మహిళ ప్రతిభ



కంటెవాడ రాధ

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో కాలనీకి చెందిన కంటెవాడ రాధ తృతీయ స్థానంలో నిలిచి సత్తాచాటింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల విభాగంలో జరిగిన నడక పోటీల్లో కండెవాడ రాధ(48) తృతీయ స్థానంలో నిలిచింది. ఐదేళ్లుగా మాస్టర్స్ అథ్లెటిక్‌గా రాణిస్తున్న రాధ జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన రాధకు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు పురుషో త్తం, మహేందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఘనంగా కొరాయి ఉత్సవం

- వనమహోత్సవంలో పాల్గొన్న భక్తులు




కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా కొరాయి ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామశివారులోని వ్యవసాయ క్షేత్రంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించి వేడుకలను జరిపారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణం జరిపారు. అనంతరం భక్తులకు కొత్త సురేష్-స్వరూప దంపతులు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఈవో విక్రం ఆలయ ప్రధాన అర్చకుడు బీర్నంది నరిసింహాచారి వామన్, దేవాలయ సిబ్బంది నర్సయ్య, వెంటా పూర్ మాజీ సర్పంచ్ తోట లింగారెడ్డి, వేంకటేశ్వర దేవాలయ చైర్మన్ కటుకం రాజేశం, ఆండాల్ గోష్టి బృందం సభ్యులు పాల్గొన్నారు.

కండక్టర్‌తో ప్రయాణికుడి దురుసు ప్రవర్తన

సుల్తానాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు కండక్టర్, తోటి ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించాడు. హైదరాబాద్ నుంచి మంచిర్యాలకు వెళుతున్న లగ్జరీ బస్సులో ఆదివారం రాత్రి 8గంటల ప్రాంతంలో కరీంనగర్‌లో ఇద్దరు ప్రయాణికులు ఎక్కి గోదావరిఖని టికెట్టు కోసం ఐదు వందల రూపాయల నోటు ఇచ్చారు. నోటు చిరిగిపోవడంతో చెల్లుబాటు కాదని వేరేనోటు ఇవ్వాలని కండక్టర్ సూచించారు. ఈ విషయమై మద్యం మత్తులో ఉన్న ఆ ప్రయాణికుడు, ఆయనతో ఉన్న మరో వ్యక్తి దురుసుగా ప్రవర్తించారని కండక్టర్ నర్సింగం, డ్రైవర్‌తోపాటు ప్రయాణికులు తెలిపారు. దీంతో బస్సును సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సదరు వ్యక్తులు పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించడంతో అదుపులోకి తీసుకున్నారు. దాదాపు గంటకు పైగా బస్సు పోలీస్‌స్టేషన్ వద్ద నిలిచిపోయింది. రాత్రి పదిగంటల తర్వాత బస్సు మంచిర్యాలకు పంపించారు.

రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన హైకోర్టు జడ్జి



రేకుర్తి కంటి ఆసుపత్రిని పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి వేణుగోపాల్

భగత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలను రాష్ట్ర హైకోర్టు జడ్జి ఇవి వేణుగోపాల్ ఆదివారం సందర్శించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి హైకోర్టు జడ్జి వేణుగోపాల్‌కు ఆసుపత్రిలోని పలు విభాగాలను చూపించారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలను హైకోర్టు జడ్జి ఇవి వేణుగోపాల్ అందించారు. మలేసియాలో స్థిరపడిన మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణకు చెందిన సైదం తిరుపతి ఆసుపత్రి కోసం యాభై వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ప్రకాశ్ హోళ్ల, కోల అన్నారెడ్డి, ముక్క శరత్‌కృష్ణ, మ్యాడం శివకాంత్; బట్టు వినోద్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలను కలిపేవి క్రీడా మైదానాలే

ధర్మారం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కుల, మతాలతో సంబంధం లేకుండా అన్నివర్గాల ప్రజలను కలిపేది క్రీడా మైదానాలేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కమ్మరిఖాన్‌పేటలో నిర్వహించిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన అన్నారం జట్టుకు ప్రథమ బహుమతిగా 30 వేల రూపాయల నగదు సొంతంగా అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన కమ్మరిఖాన్‌పేట జట్టుకు 15 వేల నగదుతో పాటు ఇరు జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ ఆటలో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఓడినవారు నిరుత్సాహ పడకుండా తిరిగి ప్రయత్నిస్తే ఏదోఒకరోజు గెలుపు వరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న లక్ష్మణ్ కుమార్



రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లిన లారీ

లారీ-కారు ఢీ

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం కారు, లారీ ఎదురెదురుగా ఢీకొట్టగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో అందులోని వ్యక్తులు క్షేమంగా బయట పడ్డారు. లారీ అదుపు తప్పి రహదారి పక్కన పొదల్లోకి దూసుకెళ్లింది. రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



కరీంనగర్‌లో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత కొక్కొండ లహరి



జగిత్యాలలో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దుర్గ భవానీ



సిరిసిల్లలో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దబ్బెడ మనుశ్రీ

అలరించిన రంగవల్లులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలకు రాష్ట్ర స్థాయి ప్రధాన స్పాన్సర్‌గా సంతూర్, కో స్పాన్సర్ గార్డెనింగ్ పార్టనర్‌గా క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సంస్థలు వ్యవహరించాయి. అన్ని జిల్లాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చుక్కల ముగ్గులు వేశారు. వివిధ రకాల అంశాలను తీసుకుని అద్భుతంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు.

◆ ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు గంగాధర సీడీపీవో ఎం కస్తూరి, జిల్లా సంక్షేమ శాఖాధికారి కె సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి



కరీంనగర్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



కరీంనగర్ ముగ్గుల పోటీల స్పాన్సర్ ఎలగందుల వీరేశంకు జ్ఞాపికను అందజేస్తున్న బ్రాంచ్ మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు, బ్యూరో చీఫ్ నగునూరి శేఖర్



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు, స్పాన్సర్ ఎలగందుల వీరేశం, ఆంధ్రజ్యోతి సిబ్బంది



కరీంనగర్‌లో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో దుర్గం రేణుక



జగిత్యాలలో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో తుమ్మనపెల్లి అనీల



సిరిసిల్లలో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో ఎలిగేటి రూపిక



కరీంనగర్‌లో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో సత్రం సరిత



జగిత్యాలలో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో నీలం అనూష



సిరిసిల్లలో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో జి.కల్పన



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన మహిళలు



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సిరిసిల్లలో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



సిరిసిల్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఉత్సాహంగా ముగ్గుల పోటీ



న్యాయనిర్ణేత భాగ్యలక్ష్మికి జ్ఞాపిక అందజేస్తున్న ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు



న్యాయనిర్ణేత సవితకు జ్ఞాపిక అందజేస్తున్న ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్



న్యాయనిర్ణేత కస్తూరికి జ్ఞాపిక అందజేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ (ఏడీపీటీ) శ్రావణ్


ముగ్గులను పరిశీలిస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది

నగరంలోని వాణీనికేతన్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులు వేశారు. ఈసందర్భంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ బహుమతులను అందజేశారు.

-కరీంనగర్ కల్చరల్


ముగ్గులు వేస్తున్న మహిళలు


ముగ్గు వేస్తున్న మహిళ



సంతూర్ లోగో వేస్తున్న చిన్నారి


పెర్‌ఫెక్ట్ లోగో వేస్తున్న చిన్నారి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్ ఏడీఈ పంజాల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జానకి చికెన్ సెంటర్ ఏరియా, వావిలాలపల్లి ఏరియా, బల్మూరి టవర్స్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ట్రినిటి ప్రతిభ పరీక్ష విజేతలకు బహుమతుల ప్రదానం



ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న నిర్వాహకులు

కరీంనగర్ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ట్రినిటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పరీక్ష విజేతలకు ఆదివారం ట్రినిటి ప్రైమ్ క్యాంపస్‌లో బహుమతులు ప్రదానం చేశారు. కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని విద్యార్థులకు లెవల్-1 పరీక్షను నిర్వహించగా 14,445 మంది రాయగా, లెవల్-2 పరీక్ష 3389 మంది రాశారు. ముఖ్య అతిథులుగా మ్యాథమెటిక్స్ సీనియర్ లెక్చరర్ సిగ్మా శ్రీరాములు, కెమిస్ట్రీ లెక్చరర్ రమేష్‌లు హాజరై విజేతలుకు బహుమతులు అందజేశారు. ఈ పోటీ పరీక్షల విజయవంతానికి సహరించిన పాఠశాలల విద్యార్థులు, హెడ్‌మాస్టర్స్, కరస్పాండెంట్స్, అధ్యాపక బృందాన్ని కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డిలు అభినందించారు.

ఎలగందల్ మండల కేంద్రం ఏర్పాటు చేయాలి

భగత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎలగందల్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కొత్తపల్లి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తపల్లి ప్రస్తుతం కరీంనగర్ నగర పాలక సంస్థలో విలీనమవుతున్నందున మండల కేంద్రాన్ని ఎలగందల్‌లో ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నిమ్మల అంజయ్య, ఎద్దండి ప్రకాష్, మంద రమేష్, బోనాల కనకయ్య, ఎన్నం సుజాతమల్లేశం, ద్యావనపల్లి, శ్రీనివాస్, నల్ల అనిల్, తునికి లక్ష్మిమల్లేశం, దర్శనాల మధు, శ్రీరాం సురేందర్, నరేందర్, ఆవుల శ్రీనివాస్, పంజాల వెంకటేశ్వర్లు, గుండా పెద్ద మల్లేశం, ఆరె మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల పాదయాత్ర

సుభాష్‌నగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ మినిమమ్ పే స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు అంజనేయులు, జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.

పద్మనాయక వెలమసంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మేయర్ సతీమణి అపర్ణ

కరీంనగర్ అర్బన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మేయర్ సతీమణి యాదగిరి అపర్ణ సునీల్‌రావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంఘం అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్‌రావు, సంఘం కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

●కరీంనగర్ కల్చరల్: అమ్ము స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ పోతుగంటి సుజాతరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని కళాభారతిలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ సునీల్‌రావు హాజరై పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

●నగరంలోని వైశ్యభవన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నగునూరి రాజేందర్, గంప వీరేశం, కక్కిరాల రమేశ్, డాక్టర్ చాందిని, వంగల పవన్, మయూఖ, నీరుమల్ల శ్యాం, దొంతుల సంతోష్, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర సురేశ్ పాల్గొన్నారు.

‘విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం’

కరీంనగర్ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేట్ టీచర్స్ యూనియన్ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, రవీంద్రాచారి పాల్గొన్నారు.

●నగరంలోని రెనీ ఆసుపత్రిలో ఎస్టీయూ క్యాలెండర్‌ను డాక్టర్ బంగారుస్వామి ఆవిష్కరించారు.

● అవీ.. ఇవీ

●కరీంనగర్ అర్బన్: కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సంవిధాన బచావో, సంవిధాన్ జిందాబాద్ కార్యక్రమానికి జిల్లా నుంచి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజొద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

●ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి సన్మదినం సందర్భంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కేక్ కట్ చేశారు.

●కరీంనగర్ కల్చరల్ నగరంలోని కళాభారతిలో బుధవారం ఉదయం 10-30 గంటల నుంచి కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు జి కృపాదానం, సల్వాజి ప్రవీణ్, కె రమణయ్య, వి గోపాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

●గణేశ్‌నగర్: కరీంనగర్ పట్టణానికి విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఇవి. వేణుగోపాల్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్, అద్దెంకి మహేందర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

●కరీంనగర్ టౌన్: నగరంలోని ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా ఆదివారం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవిఅంజన్‌కుమార్, చిగిరి రవీందర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వై సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కాసర్ల ప్రభాకర్, కోశాధికారి బి గంగాధర్, గౌరవ అధ్యక్షుడు రామస్వామి పాల్గొన్నారు.

పారమిత పాఠశాల ‘విజ్‌కిడ్’కు స్పందన

కరీంనగర్ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పద్మనగర్‌లో గల పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన విజ్‌కిడ్ 2024-25 కాంటెస్ట్‌కు విశేష స్పందన లభించింది. పాఠశాలల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సమగ్రాభివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్షను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో గణితం, సైన్స్ ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటివి దోహదపడతాయన్నారు. 5 నుంచి 10వ తరగతి చదువుతున్న పారమితేతర విద్యార్థులకు ఈ పరీక్షను నిర్వహించగా కరీంనగర్, వరంగల్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి 1400 మందికిపైగా హాజరయ్యారని తెలిపారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. మొత్తం నగదు పురస్కారం కింద 4 లక్షల రూపాయలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనూకర్‌రావు, వినోద్‌రావు, వీయుఎం ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న శ్రీనివాస హైస్కూల్‌విద్యార్థులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అశోక్‌నగర్ శ్రీనివాస హైస్కూల్‌కు చెందిన 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనాటి బాల్య స్మృతులను గుర్తు చేసు కున్నారు. సామాజిక సేవలో భాగస్వాములు కావాలని వారంతా నిర్ణయించుకున్నారు. నాడు విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. నృత్యాలు, ఆటా పాటలతో హంగామా చేశారు. ఈ కార్యక్రమంలో కరుణశ్రీ, అన్నపూర్ణ, సతీశ్, యూసుఫ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య యూత్ క్లబ్ సర్వసభ్యసమావేశం

కరీంనగర్ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 33వ డివిజన్‌లో చైతన్య యూత్ క్లబ్ సర్వసభ్యసమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడిగా నగర మేయర్ సునీల్‌రావును నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్‌క్లబ్ ద్వారా పేద ప్రజలకు సేవ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నగర మేయర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని అధికారులపై ఫిర్యాదు

కరీంనగర్ టౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ పాఠశాలను ప్రోత్సహిస్తున్న జిల్లా అధికారులపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు మాజీ మేయర్ రవీందర్‌సింగ్ అన్నారు. ఆదివారం నగరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి విద్యాసంస్థలో ఒలింపియాడ్ శిక్షణ తరగతులకు కలెక్టర్, డీఈవోలు ప్రైవేట్‌ను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.

‘బీఎన్‌రావుకు ఎమ్మెల్సీ ఇవ్వాలి’

సుభాష్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ డాక్టర్ బీఎన్‌రావుకు ఇవ్వాలని వైద్యులు కోరారు. ఈ మేరకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయరావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రామ్ కిరన్, ఎస్‌డబ్ల్యూసి డాక్టర్ అలీమ్, కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, కార్యదర్శి డాక్టర్ నవీన్‌లు మాజీ మంత్రి హరీశ్‌రావును కోరారు.

పటేల్ మిత్ర సంఘం సమ్మేళనం

కరీంనగర్ రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): బొమ్మకల్ గ్రామంలో మున్నూరుకాపు పటేల్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర హైకోర్టు జడ్జి ఈవీ వేణుగోపాల్, డాక్టర్ బట్టు సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోగుల ఆంజనేయులు పటేల్, గౌరవాధ్య క్షులు ఆకిరెడ్డి యాదగిరి పటేల్, ప్రధాన కార్యదర్శి నాయిని సంపత్‌కుమార్ పటేల్, నాడెం భూమయ్య పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

మానకొండూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ముంజంపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ మండలముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, డీసీసీ ప్రధానకార్యదర్శి తాల్లపల్లి సంపత్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు కొండ్ర సురేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గన్నేరువరం: ప్రజా సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, డీసిసి నాయకులు కొమ్మెర రవిందర్‌రెడ్డి, బొడ్డు సునీల్, మార్గం మల్లేశం, మాతంగి అనిల్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇప్పించే విషయంలో జాప్యానికి ప్రభుత్వ అంక్షలే అడ్డుగా ఉన్నాయని, కాని అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీతాపాల నరసింహస్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు.


కష్టపడిన వారికే పార్టీలో గుర్తింపు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్

హుజూరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతానికి కష్టపడిన వారికే గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్‌లో ఆదివారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా పట్టణ, మండల అధ్యక్షుల నియామక పత్రాలను వొడితెల ప్రణవ్ అందజేశారు. హుజూరాబాద్ పట్టణాధ్యక్షుడిగా మేకల తిరుపతి, మండలాధ్యక్షుడిగా కొల్లూరి కిరణ్, జమ్మికుంట పట్టణాధ్యక్షుడిగా సుంకరి రమేశ్, మండలాధ్యక్షుడిగా వీరమనేని పర్శరామరావు, వీణవంక మండలాధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఇల్లందకుంట మండ లాధ్యక్షుడిగా పెద్ది కుమార్‌ను ప్రకటిస్తూ నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాజేశ్వరి-సమ్మిరెడ్డి, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, సాహెబ్ హుస్సేన్, సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

- చివరి ఆయకట్టుకు సాగునీరు

వీణవంక: ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ పరిధిలోని ఉన్న చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. మొలంగూరు క్రాస్ వద్ద ఆదివారం ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కెనాల్‌లో గల ఎస్కేప్ గేట్‌ను రైతులతో కలిసి సందర్శించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, నాయకులు పొనగంటి మల్లయ్య, పంజాల సతీష్, గెల్లు శ్రీనివాస్, గంగాడి తిరుపతిరెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న వొడితెల ప్రణవ్

ఎన్నికల హామీల అమలు ఏదీ

మానకొండూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను విస్మరిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూర్‌లో బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్ గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షుడు గంట మహిపాల్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, కిరణ్, శేఖర్, వెంకటస్వామి, అనిల్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

రామడుగు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని వెలిచాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, నాయకులు బొమ్మరవేణి తిరుపతి, మురళీకృష్ణరెడ్డి, కాడ శంకర్, కోల రమేశ్, పిండి సత్యం రెడ్డి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, బాబు, శేఖర్, కుంబల రాజేశం, ఎల్లమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం నిలిపారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధరలో సీఎం చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజితశ్రీనివాస్‌రెడ్డి, గంగాధర సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు యగ్నేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మినీ కల్యాణ మండపానికి శంకుస్థాపన

హుజూరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భవానీ శంకర మహా దేవాలయం (శివాలయం)లో మినీ కల్యాణ మండపానికి ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ ఎదుట ఉన్న స్థలంలో భక్తులకు, ఆలయానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలకు, ఉపయోగపడే విధంగా మినీ కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దామెర హరికృష్ణ, దామెర రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

● సైదాపూర్: మండల కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.

● వీణవంక, చల్లూరు గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై తోట తిరుపతి వాహన దారులకు అవగాహన కల్పించారు.

● మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివార ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యరానాయణ నూతనంగా నిర్మించిన మజీద్‌ను ప్రారంభించారు.

● తిమ్మాపూర్: ఇందిరానగర్‌లో భీమా కోరేగావ్ శౌర్య దినోత్సవం ముగింపు సందర్భంగా శిక్షణ శిబిరం నిర్వహించారు.

- కేబుల్ బ్రిడ్జి పక్కన గల షేర్ అలీ బాబా దర్గా భూములు అన్యాక్రాంతమైతే ప్రజా ఉద్యమం తప్పదని ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ, సున్ని మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ తెలిపారు.

● గంగాధర: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

● రామడుగు: గుండి గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తూ గంగాధర మండలం సర్వారెడ్డిపల్లె గ్రామానికి చెందిన లచ్చయ్య(80) ఆకస్మాతుగా కింద పడి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

● గన్నేరువరం: హన్మాజిపల్లి స్టేజీ వద్ద రోడ్డు భద్రత నిబంధనలపై ఎస్సై తాండ్ర నరేష్ ప్రజలకు అవగాహన కల్పించారు.